గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 | హైదరాబాదు—దక్కన్. | REGISTERED No. M. 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర మార్గశిర శు॥ ౧౪ బుధవారము (౭ డిసెంబరు ౧౯౨౭) { సంచిక ౯౭

అధిక ప్రసంగాలు

కాంగ్రెసుకోసం ఖద్దరు. ఎందుకంటారా! కాంగ్రెసు సభకు పోతేను అప్పుడు ఖద్దరు దుస్తులు ధరించవలయును. ఇప్పుడు ఖద్దరు ఉద్యోగములలో మద్రాసు కాంగ్రెసుకు ఖద్దరు కావలెనని పెద్దపెద్ద ప్రకటనలు అంటించబడి యున్నవి. నూలుగుడ్డ సరకంతయు ఇప్పుడే అమ్ముడు పోవలయును.

లేవు కాంగ్రెసులో చూడండి. సభ్యులవారంతా ఖద్దరే. ఖద్దరు దుస్తులెందుకు వేసికొన్నావయా? అని ఎవరినయిన ప్రశ్నించుము. వారు ఖద్దరు తొడగనిది కాంగ్రెసులో గౌరవం లేదనియు, ప్రతినిధిగా రాజాలమనియు, ప్రత్యుత్తరం యిస్తారు. కాంగ్రెసుకు వచ్చు ప్రతినిధులు, ప్రేక్షకులు, మున్నగువారిలో నూటికి ౯౦ గురు కాంగ్రెసు వారంలో ఖద్దరు తొడిగి, సంవత్సరం పూర్తి ఇతర దుస్తులు వేయుతారు.

ఖద్దరు వాడేవారిలోకూడ రకరకాల వారు గలరు. కొందరు పైకి ఖద్దరు వేసికొని లోన మిల్లు గుడ్డలో, విదేశి గుడ్డలో తొడుగుతారు. కొందరు లోన ఖద్దరు దుస్తులును, పైకి విదేశి గుడ్డలు వేసికొంటారు. కొందఱు పూర్తిగ ఖద్దరు తొడుగు వారుగలరు. వీరి సంఖ్య నూటికి ఒకటి రెండు మాత్రమే.

* * *

ఖద్దరుకు రాట్నము లేక చర్ఖా ప్రధాన యంత్రము. ఈ చర్ఖా గూర్చి మహాత్ముడు చెప్పిన దానిని వ్రాయవలె నంటె యెన్నియో గ్రంథాలు కావలయును. కాని దాని సారాంశం రెండు మాటలలో చెప్పవచ్చును. చర్ఖాలను కట్టుటా రెండు ఉత్తరవులు గలవు. ఒకటి చరఖా త్రిప్పించుట. రెండవది ఖాదీ ధరించుట అనగా వకుళులకును, మనవాళ్ళకును ఆహారము కల్పించునది. చక్కగా ఆలోచించిన వారికి చర్ఖాలో యీ యుపయోగం కనపడును.

హిందూదేశ ప్రజలకు ముఖ్యంగా తిండికి లేమి కాన మహాత్ముడు వారి భుక్తికొరకు దీనిని చేపట్టాడు. దాని కొరకు నిరంతరం ప్రచారం కావిస్తూ వున్నాడు. ధనం సమకూరుస్తున్నాడు. కాని ఇతర నాయకులు యేమి చేస్తున్నారో చూశారా!

* * *

కమిషన్ గూర్చి పోట్లాడుతూ వున్నారు ఈ కమిషన్ యేమిటో తెలుసునా! ఇదికూడ రెండక్షరముల శబ్దమే. ఒకటి కమి—లోపము. రెండవది షన్—శని. దీనికి మొదటనే లోపం గలదు. లోపం నుండి తప్పించుకున్నా అటు పిమ్మట నున్న షన్ లేక శనిని తప్పించుకో జాలము.

కనుక చర్ఖా మేలైనదో కమిషన్ మేలైనదో చక్కగ ఆలోచించుట ప్రతివ్యక్తి ధర్మము.

* * *

మను ధర్మ శాస్త్రమును మంటలో వేయాలట. అది బ్రాహ్మణేతరులకు హక్కు లొసంగుట లేదట. మొన్ననే దాన్ని [illegible] సభలో దహనసంస్కారం జరిగింది.

* * *

[illegible] వివాహ సంస్కారం వచ్చిన మంచి విషయాలు యేమి ప్రవేశపెట్టారు? గ్రంథాలనన్నిటి దగ్ధ మొనరించగనే మార్పు కాబడునా?

* * *

రంగయ్యగారి "భారత పతి" గ్రంథమునందు అమెరికా దేశముయొక్క వివాహాల చరిత్ర చక్కగ వర్ణింప బడినాదట. బాల్య వివాహాలు, బాల్య జనకులు, వివాహాలు కాని కల్లుల గూర్చి గ్రంథకర్తగారు చక్కగ వ్రాసినారట.

యువతి (కోపముతో సెలగాత్రి):—యెంత జ్నా! నన్ను కొట్టరాదు, మూడు నీవు భాగ తొగించు దవు—ఓ—

పురుషుడు (అతి స్పష్టముగా):—నీవు శుద్ధ (స్త్రీతము) నాతో కాలుకు దీటాయము పాకకాసిని కదనేలోపమెంటికే—అయితే నా పోరని నాకియ్య, నిన్ను ముట్ట. యువతి (తిరస్కార భావముతో):—నీవు నాకేమయిన తృప్తి (మంగళ సూత్రము) కడితివా! ఈ పోరని నీవు కంటివా! కొంటికిప్పుడు పోరని—నకు.

విశేషములు

తేనెటీగలు

తేనెటీగలు పుష్పములపై కూర్చుండు కారణము పరాగోత్పత్తులను [illegible]. ఇపుడీ విషయమును పాశ్చాత్య దేశములలో పరిశోధించబడిన వి. తేనెటీగలు పుష్పములలో గల పరిమళముచే వను [illegible] సువాసనగలవిగా చేసికొనునట. ఈ సువాసనను అడితీగెలు. [illegible] కలిమియట.

౨౦౦ వేల గ్రుడ్లు

తెల్లచీమ యొక రోజులో ౨౦౦ వేల గ్రుడ్లు పెట్టునట. ఈసంఖ్య అన్ని జంతువులు పెట్టువానికన్న చాల హెచ్చయినది.

క్రొత్తరకపు గడియారము

లండనులో ఇంగ్లండులో నొకడు క్రొత్తరకపు గడియారము కనిపెట్టినాడు. దానికి కూజీ (Key) [illegible] తేదట. గడియారము [illegible] కుంజీ [illegible]. అరగంట గడియారము నడచిన [illegible] గంటల కుంజీ [illegible]. మూడు సంవత్సరముల క్రిందట [illegible] చెయబడిన యీ గడియారము ఇప్పటికి క్రమముగ నడచుచున్నది.

అతిత్వరగా వ్రాయు గ్రంథకర్త

ఒక గ్రంథకర్త ౨౦౦ వేల అక్షరములుగలవాటి [illegible] గంటలలో వ్రాయగలడట.

వేడినీటిబావిమ

దక్షిణ అమెరికాలో వేడినీటి బావివొకటియు [illegible] అతివేడిగ నుండును దానిలో చేపలుకూడ నుండునట.

ప్రపంచ జనసంఖ్య

ప్రపంచము యొక్క ప్రస్తుత జనసంఖ్య ౧౭౦౦ కోట్లు సంవత్సరమునకు ౨౦ వేలమంది హెచ్చగుచున్నారు. ప్రపంచములో నున్న భోజన సామగ్రి ౫౦౦ కోట్ల ప్రజలకే సరిపోవునని శాస్త్రజ్ఞుల అభిప్రాయము.

పొడవైనరోడ్డు

అమెరికా సంయుక్త రాష్ట్రముల అధ్యక్షులు ౩ వేల మైళ్ళ పొడుగు గల రోడ్డు వేయించుటకు తలంచుచున్నారు. ఇది ఉత్తర దక్షిణ అమెరికాల యొక్క (౧౨) దేశముల నొకదానితో చేర్చునట.

౭౦౦ మాటలు నేర్చినకుక్క

జర్మని దేశములో నొక కుక్కగలదు. దానిని సాకినవాడు, ౭౦౦ మాటలు నేర్పెను. దానిని ఏదేని విషయము ప్రశ్నించగ జవాబును [illegible] చేసిచూపును. [illegible] పోవును. మేజాపై [illegible]. దానికి మనము చెప్పిన విషయము గ్రహించుకొను శక్తి గలదు.

రోగములు తెలిసికొను క్రొత్త

ఇటీవల నొక డాక్టరు [illegible] దేశములో గల వ్యాధి బాగగునని చూపుటకు [illegible] చూపును. కాని రో [illegible] నూపును.

తంతీ ఛాయాపటములు

[illegible] నగరమున [illegible] కాగితములపై పటమునుదించి తంతీ కార్యాలయమునకు పంపెనట. [illegible] ౭, ౪౪ ఇంచుల [illegible] దీనిపైన ౨౦౦ అక్షరములను [illegible] సందేశమును ఛాయాపటములో [illegible] సెకండ్లలో పటమును తయారుచేయుచున్నారు. [illegible] అదట ఇచట [illegible] పంపుటకు [illegible].

ప్రాణాపాయము కలిగించుసప్తక్రిములు

ఈక్రిములు [illegible] సంవత్సరముల [illegible] జీవించి యుండునని డాక్టరు [illegible] తెలుపు చున్నారు.

పొగాకు దిగుమతి

[illegible] పొగాకు దిగుమతి వృద్ధిచెందుచున్నది. [illegible] పొగాకు [illegible] యిబడినది.

౨౧వేల సంవత్సరముల పుస్తె

భువనగిరిలో ఒక సమాధియందు ఒక పెద్ద పుస్తె [illegible] దొరికినది. ఇది ౨౧ వేల సంవత్సరముల క్రిందటి అభిప్రాయ పడుచున్నారు.

న్యాయస్థానవార్తలు

గుల్బర్గా న్యాయవాదుల అభియోగము

ఈ అభియోగము గూర్చిన విచారణ తిరిగి గత ఆదివారము (నవంబరు ౨౭ వ తేది) న్యాయమూర్తి నవాబు హాషిం ఘోరుజంగు బహాదురు యొక్క ప్రారంభ మయినది. నాడు న్యాయస్థానము ప్రేక్షకులచే క్రిక్కిరిసి యుండెను. న్యాయవాదులకు వాద ప్రతివాదములు బాగుగ జరిగెను. రామచంద్ర నాయకు కాల్టాగారు తమ కక్షిదారుని అపుడపుడు కొన్ని వాక్యములచే పరిహసించు చున్నందులకు ధైర్యముగ వాదించిరి.

గత విచారణలో వాయిదా వేయబడిన గుల్బర్గా న్యాయవాదుల సంఘ కార్యదర్శులగు అబ్దుల్లా సాహెబు పై అడ్డు సవాలు వేయుట తిరిగి ప్రారంభ మయ్యెను. ప్రతివాదుల న్యాయవాదులగు ఏజాజు హుసేన్ సాహెబు సాక్షి మిగుల మొదలగునవి యున్నియు తెచ్చినాడాయని ప్రశ్నించిరి. లేవనినని తెలుపబడెను అబ్దుల్లా సాహెబు న్యాయవాదుల మహా సభయే గౌరవ భంగముగూర్చి అభియోగము తెచ్చుటకు తీర్మానించెనయు, న్యాయవాదుల సంఘము కాదనియు, తెలిపిరి. అడ్డు సవాలు వేయుగ సాక్షి ఇద్దరిని దప్ప ఏ న్యాయ వాదియు ఉపసంఘ సభ్యత్వము నుండి తొలగి పోలేదనియు, న్యాయవాదుల సంఘాధ్యక్షులగు రామరావు కేసకరు గారు అక్రమ మగుదాని కొప్పుకొనకూడదని నచ్చ చెప్పిరనియు, సాయంకాలము భాస్కర హాలులో మహాసభ కార్యక్రమము ప్రచురించుటకు తాను అసమ్మతి గనబరచి యుండలేదనియు తెలిపిరి. అంత ప్రతివాదుల తరపు వకీలు ఒక కాగితము చూపించిరి. దానికి యీ అభియోగముతో సంబంధము లేదని అస్గర్ సాహెబు ఆక్షేపించిరి. ఏజాజు హుసేన్ సాహెబు ఇది వ్యాజ్యమునకు సంబంధించిన దనిరి. ఈమధ్య రామచంద్ర నాయకు గారడ్డు పడుటచే యిరువురికి అనుచిత వాదము జరిగెను. కాని తుదకు రామచంద్ర నాయకుగారు జయమొందిరి. న్యాయమూర్తి ఏజాజు హుసేన్ సాహెబు చూపిన కాగితము సంబంధము లేదని తీర్పు చెప్పిరి. అనంతరము ఏజాజు హుసేన్ సాహెబు మరియొక కాగితము జూపిరి. దానికి తన జవాబు చెప్పుటకు అస్గరు సాహెబు లేచు చుండగనే యుభ్యాసాంతరులగు నాయకుగారు లేచి ఏజాజు హుసేన్ సాహెబు తెచ్చుచున్న అనవసర విషయముల గూర్చి ఆలోచించుటకు న్యాయమూర్తి తన అమూల్య కాలము వ్యయపరచుట తగదని విన్నవించిరి. దానికి ఏజాజు హుసేన్ సాహెబు సాక్షిని గూర్చిన అనుమానాస్పదము లేదనుటకు తాము కొన్ని నిదర్శన సంబంధించిన కాగితములు చూపు చున్నామని జవాబు చెప్పిరి. న్యాయమూర్తి యీ విషయములు సాక్షి గౌరవభంగమునకు భంగము కలిగించు వనియు, న్యాయ శాస్త్రమునకు వ్యతిరేకమనియు, తీర్పుచెప్పి వారితరపు వకీలుగారి ప్రశ్నలు ఆపివేసిరి. అంతటితో నాటి విచారణ ముగిసెను.

తిరిగి నవంబరు ౨౮ తేది విచారణ ప్రారంభ మయ్యెను. అబ్దుల్లా సాహెబు పైనియు అడ్డు సవాళ్లు ముగిసెను. తుది నటుమారున అస్గరు సాహెబు హైదరాబాదు న్యాయవాదుల సంఘమునకు ఖాంజహాన్ సాహెబు కార్యదర్శిగ నున్నపుడు అబ్దుల్ సాహెబు పేర (సాక్షి) వారు విద్యాశాఖ వారిపైఅభియోగము నడుపుటగూర్చి తమ అభిప్రాయమును తెలుపుచు వ్రాసిన విషయముపై ప్రశ్న వేసిరి.

ప్రతివాది వకీలు యీ ప్రశ్నకు అడ్డు సవాలు వేయుటేను. అనంతరము అస్గరు సాహెబు వారలపై సజ్జాదు మిర్జా సాహెబు (విద్యాశాఖ మొహతెమిం) గనపరచిన విషయముల సాక్ష్యము మిసలులో నుండుటకై కోరిరి. ఇది గుల్బర్గా సెషన్సు జడ్జి కార్యస్థానమునకు సజ్జాదు మిర్జా సాహెబు చే యీ అభియోగమునందు చేయ చున్న న్యాయవాదులను పట్టాలు (సనదులు) ఈ సంవత్సరము నొసంగ రాదని తెలుపుచు వ్రాసిన కాగితము ప్రతియై యుండెను. ప్రతివాది వకీలు దీనిని ఆక్షేపించుచు సజ్జాదు మిర్జా సాహెబు ఉద్దేశము వికృత పరచెను. కాని న్యాయమూర్తి చట్టము ననుసరించి నిందితుని ఉద్దేశములు తెలుపు విషయములు గూర్చిన సాక్ష్యము అభియోగము వేయబడిన దీమ్మట మిసలులో చేర్చుకొన వలసి యుండునని తెలుపుచు గుల్బర్గా సెషన్సు జడ్జి గారికి వ్రాసిన లేఖను మిసలుకు చేర్చిరి.

పిమ్మట ప్రతివాదుల సాక్ష్యము ప్రారంభ మయ్యెను. విద్యాశాఖ మొహతెమింలగు సజ్జాదు మిర్జా సాహెబు పిలువ బడిరి. వీరు కోర్టువారి విచారణ యందున్న ౧౩౩౮ ఫ సర్వర్ది ౧౫ వ తేది గుల్బర్గా ఉపాధ్యాయుల సంఘ తీర్మానములను ఒప్పుకొనిరి; కాని ఇవి జనులలో వ్యాపింప జేయుటకు ముద్రింప బడలేదని తెలిపిరి. మరల ప్రశ్నింపగ నివి ఉపాధ్యాయుల సంఖ్య ననుసరించి ఇవి ముద్రింప బడినవనియు, ఇవి గుల్బర్గా క్లబులో చదువ బడలేదనియు తెలిపిరి.

అనంతరము గుల్బర్గా హైస్కూలు హెడ్ మాస్టరులగు అబ్దుల్ సత్తార్ సుభాని సాహెబు విచారణకు వచ్చిరి. వీరు తాము వానిని ప్రచురించ లేదని తెలిపిరి. తరువాత గుల్బర్గా ఉపాధ్యాయుల సంఘ కార్యదర్శియగు అబ్దుస్సలాం సాహెబు సాక్ష్య మొసంగిరి. వీరునూ పై విషయములనే తిరిగిచెప్పి, తీర్మానముల ప్రతి రహబరు దక్కను పత్రికకు న్యాయవాదులు అగౌరవ పరచుచుండుటచే ఉపాధ్యాయుల గౌరవము కలుగుటకు గాను పంపితిమని తెలిపిరి. గుల్బర్గాలో పైకోర్టులపై ముద్రించిన ప్రకటనలు పంచిపెట్ట బడినవా యని ప్రశ్నించగ తామట్లు చేయలేదనియు, కాని ఒక సారి ఒకసాక్షి తనయింటికి వ్వాని ప్రతికొరకు రాగ వానికి వాని నొసంగితిమని చెప్పిరి.

మిగత ముగ్గురు నిందితులు హాజరు లేనందున నానాటి విచారణ ముగిసెను.

సదరు మహాసభీ నాపహరణ అభియోగము

ఈ అభియోగము ఆదివారమునాడు విచారణకు వచ్చెను. నిందితుడు పొంగిలించిన ధనము సహారిం చివేయ నిర్ణయించి బడెను. ధనము వ్రాయగిలించినట్లు ఋజువగుట లేదని రెండువేల రూపాయిలు జామీను, వేయి రూపాయిల ముచ్చిలిక్కాను, అభియోగ మొక్కటికిని దాఖలు చేసిన నిందితుని విముక్తి చేయవచ్చునని తీర్పు గావించబడెను. నిందితుని వకీలు మౌల్వీ సయ్యదు అబ్దుల్ ముక్తదర్ ఖాను సాహెబు గారి కేసును పునర్విమర్శింప వలయునని కోరి అందుచే బహెమరు ౪ వ తేదికి వాయిదా వేయబడినది.

పై నిర్ణయ తేది రోజు వకిలు చేసికొనిన విన్నపము ఆలోచనకు వచ్చెను. ఎనిమిది అభియోగములలో ప్రతి దానికి రెండు వందల రూపాయిల జామీను, ఆయిదువందల రూపాయిల ముచ్చిలిక్కా దాఖలు చేసిన నిందితుల గావించుటకై తీర్పు గావింపబడినది.

బాలసరస్వతీ నిలయము

హైదరాబాదు

సభ్యులకు విజ్ఞప్తి

తమందరి దయా విశేషము వలన బాలసరస్వతీ నిలయము సంవత్సరముల నుండి నిరాటంకముగ భాషాసేవ నొనరించు చున్నది. ప్రస్తుత మేకారణము వలననో ఈదారి స్వభావులగు సభ్యుల లక్ష్యము నిలయముపై నుండి చలించినది. పర్యవసాన మేమనది నిలయమునకు ముందురాని నష్టము నాపాదించ నేయు చున్నది. సెలవు రాకకు చందా ధనము క్రమముగా రాముల గాక పోవుటచే, కొలదిగ లభించుచు నిలయ సేవకై నియోజితులైన ఉద్యోగుల జీతముల నిచ్చుటకును, పుస్తకములు, పత్రికలు తెప్పించుటకును సరిపోవునంతటి వీలుపాటగుచుండ లేనిది, తాము నాటి నమొక్కటి ప్రతిదినము ప్రశంసపకేని పెంపొందజేయుట తమ విస్మృత్య ధర్మము. అశ్రద్ధవలన నది నష్ట పడినచో, దానికి తామే బాధ్యులు. చందాలు సరిగా ప్రవహించుచుండిరేని, నిలయముకతిపయ నమూలలో, నన్యూన్నతస్థితికి రాగలదు. ఆ సౌభాగ్యమునకు కొందరు మార్గదర్శకులు. విజ్ఞులకు విశేషము వ్రాయుట యుచితము. చందాలను సకమముగా నిచ్చివేసి, నిలయశ్రేయమును పెరపని చేయవలెనని నా వ్యాపాయపూర్వక ప్రార్థన.

షరా:— నిలయ సభ్యులలో కొందరు మహాశయులు జిల్లాలలో నున్నారు. కనుక వారుకూడ తమ చందాలను పంపుటకై ప్రార్థించుచున్నాను.

ఇట్లు
జి. అనంతరామ శర్మ,
కార్యదర్శి.

వివిధ విషయములు

లాలాజీగారి అభిప్రాయము

లాలా లజపతిరాయిగారు పీపుల్ పత్రికలో వ్రాయుచు శాసన సభలవలనను, ప్రభుత్వమునకు సహకారము చూపుటవలనను స్వరాజ్యము రాజాలదనియు, కనుక స్వరాజ్యమునకై నిజముగ ప్రయత్నించ దలచినవారు సభలను వీడవలయుననియు, సూచించిరి.

సిలోను విద్యాపరిస్థితులు

రాయులు కష్టపడుచున్నట సౌఖ్యము కొసంగుచు లంక మహాజనసభ ప్రతినిధియగు డి. బి. జయతిలకుగారు నాలుగువంతుల బాలురు విద్యలేక యున్నారని సూచించిరి.

లజపతిరాయిగారివద్దకు మోసగాడు వచ్చుట

లాలా లజపతిరాయిగారి గృహమునకు పూనా బ్రాహ్మణ వేషముధరించి యొక మసల్మానుడు వచ్చెనట. లాలాజీ అనుమానపడి కొన్ని ప్రశ్నలు వేయగ సరియగు జవాబు చెప్పలేక నిలిచిపోయెనట. ఉద్దేశమేమియో యుండెనో కాని అతనివెంట కత్తి యుండెనట. లాలాజీగారు తమ మిత్రులతో కూర్చుండి యుండెనట. మేజా బల్లపై పిస్టోలు నుండెనట. వీరు తమ ప్రాణము అపాయస్థితియందు యున్నదని తెలుపుటకు నిరాకరించిరి.

ఢిల్లీఅరెస్టులు

అబ్దుల్ రషీదు. యురితీయబడిన సందర్భమున జరిగిన అల్లరులవలన ఇంతవఱకు ౧౭౦మంది అరెస్టు చేయబడిరి. వీరిలో ౫౧గురు ఆసుపత్రియందును, మిగతవారు పోలీసువారి స్వాధీనమునను, ఉన్నారు.

కలరావ్యాధి

నాగరాష్ట్రమున ఒక వారములో యీ వ్యాధివలన ౨౧౦౭ మంది చనిపోయిరి.

మహాత్మా గాంధీగారు

వీరు మద్రాసు నగరము డిసెంబరు ౧ వ తేది చేరిరి. అటనుండి గంజాంజిల్లా పర్యటనము చేసి, ఒరిస్సాకు పయనమయ్యెదరు. మహారాష్ట్రమున డిసెంబరు ౨౮వ తేది వఱకుందురు.

జర్మనీ విద్యార్థులసభ

ఈసభయందు మహాత్ముడు ఉపన్యసించుచు విద్యార్థులకు ప్రాచీన విజ్ఞానము పునరుద్ధరించుట యనగ సత్యమును, అహింసయును, చేపట్టుటయని వాక్రుచ్చిరి. ఈ రెండును అన్ని మతములవారికిని సరి సమానములని నుడివిరి.

బోసుగారి పరిశోధనాలయము

మైసూరు మహారాజాగారి పరిశోధనాలయమునకు గొప్ప విరాళము దయచేసిరి మద్రాసు యునివర్సిటీ కూడ ద్రవ్య సహాయము చేసిరి

ఇంగ్లండులో మేయోకన్యను నిరసించుట

మిస్ ఎమిలీగారు "భారతమాత" గ్రంథమును నిరసించిరి. ఇది భారతదేశమున బ్రిటిషు పరిపాలనము సార్థకము కాలేదని చూపుటకు నిదర్శనమనియు, కావున భారతీయులకు సంపూర్ణ పరిపాలన మొసగవలయుననియు, వాక్రుచ్చిరి

ఆఫ్ఘనిస్థానము షా

ఈ డిసెంబరు ౧౭వ తేది బొంబాయికి విచ్చేయుచున్న వీరిని ఆహ్వానించుటకు గొప్ప యేర్పాట్లు జరుగుచున్నవి.

కలకత్తా వైద్య మహాసభ

కలకత్తా నగరమున అన్ని ప్రాంతముల వైద్యసంఘ ప్రతినిధుల మహాసభ ప్రభుత్వమువారి ఆహ్వానముపై జరుగుచున్నది. కలకత్తా గవర్నరుగారు మహాసభను ప్రారంభించుచు మలేరియా, కుష్ఠువ్యాధులగూర్చి జరిగిన పరిశోధనగూర్చి ప్రసంగించిరి. భారతవైద్యశాఖాధ్యక్షులగు మేజరు జనరలు టి. ఎచ్. సైమన్సుగారధ్యక్షత వహించిరి. వీరు వ్యాధుల పరిశోధనగూర్చి చర్చించిరి. అనంతరము కార్యక్రమము ముపక్రమింపబడెను చలిజ్వరము, ప్లేగు, శస్త్రచికిత్స వాంతిభేది మున్నగువానిగూర్చి చర్చింపబడెను. ప్రతినిధులకు గవర్నమెంటు మందిరమున విందు జరిగినది.

వివాహ వయోనిర్ణయము

రాజకోట ఠాకూరు సాహెబుగారు తమ రాష్ట్రమున బాలురకు ౧౮ వత్సరములకును, బాలికలకు ౧౫ వత్సరములకును వివాహము చేయుట కాజ్ఞాపించిరి

స్కౌటుజాంబోరి

బొంబాయిలో జరుగు యుత్సవమునకు ౧౦౦౦౦ బాలభటులు వచ్చెదరని తెలియుచున్నది.

వాణిజ్యమహాసభ

ఈ మహాసభ మద్రాసు నగరమున డిసెంబరు ౨౯, ౩౦, ౩౧ తేదులయందు సర్ ఇబ్రాహీం రహమతుల్లాగారి యాజమాన్యమున జరుగును, అనంతరము భారతవాణిజ్య సంఘ వార్షికోత్సవము, పోర్టు ట్రస్టీస్ కాన్ఫరెన్సు జరుగును.

మితవాదుల మహాసభ

అఖిలభారత మితవాదుల మహాసభ బొంబాయి నగరమున డిసెంబరు ౨౬, ౨౭, ౨౮ తేదులలో సర్ తేజ్ బహదూరు సప్రూగారి యాజమాన్యమున జరుగును.

ఆంధ్రవిశ్వ విద్యాలయ పట్టప్రదానసభ

ఈసభ బెజవాడయందు జరిగినది. చెన్నరాష్ట్ర గవర్నరుగారు డిసెంబరు ౫వ తేది విచ్చేసిరి. వారు తమ యుపన్యాసమున విశ్వవిద్యాలయముపై తమకు గల అభిమానమును సూచించిరి. సభను గూర్చిన తగాదా గూర్చి వారు స్థానికాభిమానము వీడవలయునని సూచించిరి. వైసుచాన్సెలరుగారు కట్టమంచి రామలింగారెడ్డిగారు తమ ప్రారంభోపన్యాసమునందు విశ్వవిద్యాలయ చరిత్రను సంగ్రహముగ వివరించి, ప్రభుత్వ కళాశాలలను విశ్వవిద్యాలయ వశము గావించుటకును, ప్రభుత్వమును. విద్యాభిమానులును విరాళములు దయచేయవలయుననియు, సూచించిరి. దివాను బహదూరు కె. రామానుజాచారి ఎం. ఏ; బి. ఎల్, సర్. ఆర్. వేంకటరత్నము నాయుడుగారలకు గౌరవ ఎల్. ఎల్. డి. పట్టములును, వేదం. వెంకటరాయశాస్త్రిగారికి "కళాప్రపూర్ణ" బిరుదమును, నొసంగబడినవి. ఈసభకు ౨౫౦ మంది పట్టభద్రులువచ్చి పట్టములు గొనిరి. ప్రొఫెసర్ రాధాకృష్ణగారు హితోపన్యాస మొసంగిరి.

హైదరాబాదు బజారు దరలు.

ధరలన్నియు హాలీలు

పల్లా—౧౨౦ శేర్ల తూకం

సేరు—౮౦ తులములు

(మార్గశిర శుద్ధ ౧౩)   ధరలు

పెద్దకందిపప్పు	రుకి ౨౯	౦	౦
చిన్నకందిపప్పు కొత్తది	౨౭	౦	౦
పానకరాంబియ్యము	౨౬	౭	౦
కాశిపిసోడిబియ్యము	౨౭	౦	౦
యిలాయితీ పలుకు పెద్దది	౨౫	౦	౦
జీరసన్నబియ్యము	౨౪	౦	౦
గవుడబియ్యము	౨౧	౦	౦
పిసోడిబియ్యము	౪౬, ౫౧	౦	౦
అరుకాలుబియ్యము	౨౪	౦	౦
రామపొగరాలు పాతవి	౨౫	౭	౦
సన్నమిరిచి కొత్తవి	౩౦, ౪౭	౦	౦
జంకిపప్పు	౧౩	౧౨	౦
మినుములు కొత్తవి	౧౫	౦	౦
శనగలు	౨౦	౦	౦
లంకలు	౧౫	౧౨	౦
యఱ్ఱగోధుమలు జెకోలి	౨౫	౦	౦
శరబతిగోధుమలు	౨౩	౦	౦
బన్సీగోధుమలు మంచివి	౩౦—౨౭	వరకు	
మక్కిగోధుమలు	౨౨	౭	౦
జల్లాలియగోధుమలు	౨౨—౨౪వరకు		
పచ్చజొన్నలు	౧౧	౭	౦
ఉల్లిగడ్డ	౬—౭	౦	౦
నువ్వులు తెల్లవి	౨౫—౩౧	౮	౦
పెసలు నల్లవి పచ్చవి కొత్తవి	౧౩	౭	౦
గడ్డినువ్వులు	౧౩	౦	౦
తెల్లపుచ్చలు	౧౪	౭	౦
నల్లపుచ్చలు	౧౩	౪	౦
పసుపు	౨౨	౯	౦
బెల్లము	౨౩	వరకు	
కందులు	౨౨	౧౨	౦
అలసందలు	౧౬	౦	౦
చింతపండు	౨౫	౦	౦
కుసుమలు	౨౫	౦	౦
మెంతులు శే ౧౬	౩	౧౨	౦
ఆముదం శే ౧౨	౫	౭	౦
ధనియాలు శే ౧౬	౭	౪	౦
మంచినూనె శే ౧౨	౬	౦	౦
ఎల్లిగడ్డ శే ౧౨	౪	౪	౦
నెయ్యి నెం ౧ శే ౪౦	౬౨	౦	౦
నెయ్యి నెం ౨ శే ౪౦	౬౨	౦	౦
అల్లం శే ౧౨	౨	౧౨	౦
వెండి తు ౧౦౦	౮	౭	౦
బంగారం తులం ౧ కి	౨౬	౦	౦
పావరిను ఒకటికి	౧౩	౮	౦
నోటు	౧౪	౧౩	౦
హుండీ	౧౪	౧౨	౦

గోలకొండ పత్రిక

ప్రథమ సంవత్సర మార్గశిర శు॥ ౧౪

బుధవారము

ఆంధ్ర విశ్వవిద్యాలయ పట్టప్రదానసభ

ఈ విశ్వవిద్యాలయముయొక్క ప్రథమ పట్టప్రదానసభ ఈ సోమవారమునాడు బెజవాడయందు విశ్వవిద్యాలయ చాన్సెలరులగు చెన్నరాష్ట్ర గవర్నరులైన వైకౌంటుగోషనుగారి యాజమాన్యమున జరిగినది. కలకత్తా విశ్వవిద్యాలయ వేదాంత పండితులును, విఖ్యాతి పురుషులును, అగు ప్రొఫెసరు రాధాకృష్ణన్‌గారు హితోపన్యాసము గావించిరి. దీనిని స్థలాంతరమున ముద్రించియున్నాము. రాధాకృష్ణన్‌గారు విశ్వవిద్యాలయ ఆదర్శము అభిప్రాయ స్వాతంత్ర్యమును చిత్తవృత్తియందు స్వేచ్ఛయును, లభింపజేయుటయే యనియు ఆంధ్ర విశ్వవిద్యాలయము భారతీయుల ప్రాచీన చరిత్రావిశేషములను, విజ్ఞాన వైభవమును, పరిశోధించుట కర్తవ్యమనియు, విశ్వవిద్యాలయము సర్వమత సమానమునకు తోడ్పడవలయు ననియు, వాక్రుచ్చిరి. ప్రస్తుత జాతివైషమ్యములకు అజ్ఞానమే మూలకారణమనియు ఈ అజ్ఞానమును పారద్రోలి, ప్రజలలో జ్ఞానజ్యోతి వెలిగింపజేయుట విశ్వవిద్యాలయ ముఖ్య కర్తవ్యమని సూచించిరి. బ్రిటను భారతీయుల విజ్ఞానాభివృద్ధి కొఱకు ప్రయత్నింపలేదని వచించిరి.

రాధాకృష్ణన్‌గారు పట్టభద్రులను సంబోధించుచు చెప్పిన వచనములు గమనింపదగియున్నవి. స్వరాజ్యము కేకలిడుటచే లభింపదనియు, స్వరాజ్యమనగా ప్రభుత్వముయొక్క మార్పు గాదనియు, మన చిత్తవృత్తియందు మార్పుగలిగి మన ప్రవర్తనము చక్కబడిన స్వరాజ్యము కరతలామలకమనియు, ప్రబోధించిరి. ప్రస్తుతము పరిపాలనా యంత్రము విమర్శించుటతోనే భారతీయులు కాలము వ్యర్థపుచ్చుచున్నారని చెప్పిరి. భావికాలమున ఆంధ్రదేశము అనేకమంది మహాకవులను, దార్శనికులను, ఆంధ్రకారులను, చిత్రకారులు, మహల్లాసులు, శిల్పస్థపతులు ఒకచో కూర్చుటకు తోడ్పడుననియు, ఆంధ్రదేశము తిన్నగ అభివృద్ధి నొందుచున్నదనియు, విశ్వవిద్యాలయము [illegible], సత్యప్రియులును, దేశసేవా తత్పరులును, అగు యువకుల సిద్ధపరచిన జాతీయ విశ్వాసము కలుగుననియు యుద్బోధించిరి. నూతన పట్టభద్రులీ ఆదర్శముల నందుకొనుట ధర్మమైయున్నది.

ప్రొఫెసరు రాధాకృష్ణన్‌గారి అభిప్రాయములలో నొక విషయముగూర్చి ఏకాభిప్రాయులము కాజాలకున్నందుకు చింతిల్లుచున్నాము. ఆంధ్రభాషకు ప్రాముఖ్య మొసగిన ఇంగ్లీషుభాష వెనుకబట్టుననియు, అందుచే నానాజాతి అవసరము తీరుట దుర్లభమనియు, ఆంధ్ర పట్టభద్రులు ఉద్యోగములు పొందుటలో వెనుకబడుదురని వీరు సూచించిరి. ఆంధ్రభాషకు ప్రాముఖ్య మొసంగినంత మాత్రముననే ఆంగ్లేయభాషా పఠనము ఎవరయినను మానుకొనజాలరు. దేశభాషలకు విశ్వవిద్యాలయములు ప్రాముఖ్య మొసంగినచో నిపుడు ఆంగ్లభాష నేర్చుకొనుటకే వృథాయగుచున్న కాలము శాస్త్రములు గ్రహించుటకు తోడ్పడును. ఆంగ్లభాషకు రెండవ స్థానము నిచ్చిన ఉద్యోగావసరము తీరజాలదా! ప్రస్తుతము ఆంధ్ర విశ్వవిద్యాలయము స్థలముగూర్చిన తగాదాయందే మునిగియుండి ఇతర ముఖ్యవిషయములగూర్చి ఆలోచించుటకు తీరిక లేకయున్నది. త్వరలో స్థలముగూర్చిన తగాదా తీరుననియు, అన్ని ప్రాంతముల ఆంధ్రుల కనుకూలముగ నుండునట్లు తీర్పు గావింపబడుననియు నమ్ముచున్నాము. ఆంధ్ర విశ్వవిద్యాలయమువారు విద్యాధికులలో నిరుద్యోగము వ్యాపింపజేయుటకు తోడ్పడక జాతీయాభివృద్ధికి తోడ్పడి ఇతర రాష్ట్రములకు ఆదర్శప్రాయముగ నుండునట్లు సంస్కరించెదరని మా ఆశయము.

స్థానిక వృత్తాంతములు

అధికారుల మార్పులు

వరంగల్లు జిల్లా తాలూకదారులగు సయ్యదు నొబతుల్లాసాహెబ్ హుజూరాబాదు తహసీలుదారును, [illegible] పాల్వంచ తహసీలుకు తాత్కాలికముగ నియమింపబడిరి. సయ్యదు ఫారూకు హుసేన్‌సాహెబ్ వరంగల్లుజిల్లా తాలూకదారుగను నియమింపబడిరి. [illegible] తహసీలుదారులు [illegible] సాహెబ్‌గారు [illegible] కాని [illegible] గారు [illegible] తాత్కాలికముగ నియమింపబడిరి. కాని [illegible] గారి [illegible] గులాం అలీ సాహెబ్ తాత్కాలికముగ నియమింపబడిరి.

హుజూరాబాదు తహసీల్దారుగుండు సయ్యద్ అబ్దుల్ ఖాదర్ సాహెబు, హైదరాబాదు [illegible] మహమ్మదు సాహెబ్ [illegible] సంవత్సరముకొరకు [illegible] [illegible] సంవత్సరముకొరకు [illegible] బడినది.

ఘోర హత్యలు

అఫ్జలుగంజు పోలీసుఠాణా [illegible] అబ్దుల్ రజాకు అను లోహ సామానుల వర్తకుడు హత్య గావింపబడెను. ఆయన నిత్యము [illegible] బంకకొను [illegible] ప్రక్క [illegible] ప్రవేశించి ఆతని హత్య గావించి ధనము దోచుకొని పోయిరి. [illegible] ఇంటివద్ద లేడని తలంచి వారు రెండుగంటలు వరకు వేచిరి కాని [illegible] ప్రక్క [illegible] తెరచియుండ లోపలికి పోవ [illegible] గాంచిరి. ఈ [illegible] యుంటి [illegible] పారిపోయియున్నాడు. పోలీసువారు [illegible] ఛాయాపటము తీసికొనిరి. విచారణ జరుగుచున్నది.

ఈ [illegible] దుకాణములో మూడు శవములు [illegible] బడినవి. ఎవడో, తల్లి, [illegible], కొమారుడు, ముగ్గురిని హత్య గావించెను. పోలీసువారు పరిశోధించుచున్నారు.

ఆత్మ హత్య

నిదరుఫూటు హైస్కూలు ఆరవతరగతి విద్యార్థియగు మహమ్మదు అబ్దుల్ రజాకు పరీక్షలో కృతార్థుడు కానందున గత బుధవారమునాడు హుసేనుసాగరు చెరువులోపడి ఆత్మహత్య చేసికొనెను. ఈ శవము మూడురోజుల తరువాత తేలగ కనుగొనబడినది.

ఆర్థిక శాఖా మంత్రులకు సన్మానము

ఆదివారమునాడు ఆర్థికశాఖ కార్యాలయపు ఉద్యోగులు నవాబు హైదరు నవాజ్‌జంగు బహాదురు ఎల్ ఎల్ డి గౌరవ పట్టము నొసంగుటచే వారికి సన్మానపత్రము సమర్పించి గౌరవించిరి. ఇందుమూలమున సోమవారమునాడు కార్యాలయమునకు సెలవొసంగబడినది.

ఉస్మానియా విశ్వవిద్యాలయము పరీక్షలు

ఈ విశ్వవిద్యాలయము ౧౩౩౭ ఫ. (౧౯౨౭-౨౮) పరీక్షలు దిగువ తేదీలయందు జరుగును—

(౧) మెట్రిక్యులేషన్ (ఉర్దూ, ఇంగ్లీషు) [illegible] వారము ౧౫ ఖుర్దాదు (౨౦ ఏప్రిల్) [illegible] పరీక్షా రుసుము గైకొను తుది తేది ఫర్వర్ది ౧౫ (౧౫ ఫిబ్రవరి)

(౨) ఇంటర్మీడియేట్, బి. ఏ. ఎం. ఏ పరీక్షలు (వచ్చు వర్షము) — ఖుర్దాదు ౩ (౭ ఏప్రిల్) శనివారము. దరఖాస్తులు పరీక్షా రుసుము గైకొను తుదితేది ప్రైవేటు విద్యార్థులకు ఫర్వర్ది ౪ (ఫిబ్రవరి ౬) కాలేజి విద్యార్థులకు ఫర్వర్ది ౨౦ (మార్చి ౪).

పరీక్షలకు ఉద్యోగము దరఖాస్తు సమాచారాలు రిజిష్ట్రారు కార్యస్థానమునందు లభించును. పోస్టుద్వారా తెప్పించుకొను నేయువారు ఒక అణా టిక్కెటు పంపవలయును.

మెట్రిక్యులేషన్ పరీక్ష ప్రైవేటు విద్యార్థులకు విశ్వవిద్యాలయము పరీక్షలో చేయుటకు పూర్వము ప్రతి ఉన్నత పాఠశాల యర్హత పరీక్ష (Select Examination) లో చేరి కృతార్థులు కావలయును. దరఖాస్తు చేసిన పరీక్షలో కృతార్థులయినట్లు ప్రమాణపత్రము పంపవలయును.

తైల ధాన్యములు

ఈ సంవత్సరము వివిధ తైలధాన్యములు దిగువ విధముగ సేద్యము చేయబడినవి—

ఆముదము	౬౫,౫౨౦౯౭౩	ఎకరములు
ఆవ సెనగ	౪౧౨౭౦౩౫	,,
వివిధ ధాన్యములు	౧౫,౪౫౭౬౭	,,

ఈ పైరులకు వాతావరణ మనుకూలముగ నున్నది.

స్త్రీల ఉన్నత పాఠశాల

పూనా నగరములోని కర్వేగారి స్త్రీల విశ్వవిద్యాలయము పద్ధతి ననుసరించి యొక ఉన్నత పాఠశాలను హైదరాబాదు నగరమున స్థాపించ వలయునని గత సంఘ సంస్కార మహాసభయందు తీర్మానింపబడి యుండెను గదా. ఆ తీర్మానము ననుసరించి ఆ పరముగు ఆలోచనలు సల్పి నిశ్చయము చేయుటకై యొక యుపసంఘము నిర్మింపబడినది. సభ్యుల వివరము (౧) శ్రీమతి అహల్యాబాయి (అధ్యక్షురాలు) [౨] శ్రీయుత విశ్వేశ్వరనాథు బి. ఏ. ఎల్. ఎల్. బి. [౩] శ్రీయుత రామచంద్రనాయుడు ఎం. ఏ బారిష్టరు [౪] శ్రీయుత కృష్ణస్వామి ముదిరాజ [౫] మా. వామనరావుగారు.

పోలీసుశాఖా మంత్రులు

కర్నలు ట్రెంచ్ గారును, కోత్వాలు గారును, నేను ఉస్మానుగంజు యందుగల ముస్తఫా హాస్పిటలు కాలిపోయిన ప్రదేశమును పరిశీలించిరి

రెసిడెంటుగారు

గౌరవ నీయులగు సర్ బార్టన్ గారు శెలవు పూనుకొని విచ్చేసిరి.

అల్వాలు జాతర

నిన్న అల్వాలులో శ్రీ వేంకటేశ్వర స్వామి రథోత్సవము జరిగినది. మహారాజా ముఖ్యమంత్రిగారు అధికారులందరితో వచ్చిరి. రెసిడెంటుగారును, ఇతర గొప్ప అధికారులు విచ్చేసిరి.

ఉపన్యాస సభ

శ్రీయుత్సరమహంస జి. యస్. వి. సరస్వతీస్వాములవారు

"హిందూమతము" ను గురించి రేపు గురువారము తా. ౧౨ (౮-౫-౩౭) రెడ్డి హాస్టలు హాలులో సాయంత్రము ౫½ గంటలకు ఉపన్యసించెదరు. అందరును విచ్చేయ ప్రార్థితులు.

7-12-37   మ. ప్రతాపరెడ్డి,
కార్యదర్శి

చంద్ర గ్రహణము

రేపు (గురువారము) రాత్రి ౯ గంటలు ౨౨ నిమిషములకు చంద్ర గ్రహణమగును. ౧౨ గంటల ౪౫ నిమిషములకు గ్రహణము విడుచును.

ప్రభువుగారి ఫర్మాను

ప్రస్తుతము హైదరాబాదుకు ఇతర రాష్ట్రముల నుండి పెక్కుమంది సహాయము కోఱకు వచ్చుచున్నారు. కొందరికి చేసిన సహాయము ఇతరుల రాకకు ప్రోత్సాహము నొసగినది. ఈరీతి జరుగుచుండిన ప్రభుత్వ కోశాగారమునకు భారమగును. కనుక దీనిని ప్రభుత్వము వారు ఆపేక్షించుచున్నారు. ఎవరయిన సహాయార్థము హైదరాబాదుకు వచ్చిన దానికి నిజాం ప్రభుత్వము వారు బాధ్యులు గారు. అనగా వారికి సహాయమొసగుటకు ప్రభుత్వము పూనుకొన జాలదు. ప్రత్యేక పరిస్థితులలో ప్రభుత్వము పూనుకొనును. ఎవరయిన స్వయముగ హైదరాబాదుకు వచ్చినవారు శాంతికి భంగము కలిగించ కుండ ఇచట నివసించుచుండిన ప్రభుత్వమునకు కేలాటి అభ్యంతరము లేదు. వ్యతిరేకము నడచినచో ప్రభుత్వము వారిపై చర్య దీసుకొనబడును.

ప్రభువుగారి సంతకము.

సెలవు

ఆదిలాబాద మున్సిపలిటి ఖయాక అలీఖాన్ సాహెబ్ కు ఖొర్దాదు ౧౫ వ తేదినుండి ఇస్ఫందారు ౧౫ వ తేదివరకు సెలవొసంగ బడినది. వారి స్థానమున హైకోర్టు ప్లీడరులగు మహమ్మద్ అబ్దుల్ గఫార్ సాహెబ్ పనిచేయుదురు.

ఆత్మకూరు మున్సిపలు మహమ్మదలీ ఖాన్ సాహెబ్ కు ఖొర్దాదు ౧౫ నుండి ఫర్వర్ది ౫ వ తేదివరకు వారి స్థానమున వాసుదేవ ప్రభుగారు బి. ఏ. ఎల్. ఎల్. బి. పనిచేయునట్లు సెలవొసగబడినది.

దీవాని బల్దా యావ న్యాయాధికారులగు ఆజీజ అహమద్ ఖాన్ సాహెబ్ కు ఖొర్దాదు నెల వరకు సెలవు మరల అంగీకరింప బడినది.

కాలమాన నివేదిక

డిసెంబరు ౩ వ తేది కింతకు వారమున రాష్ట్రములో వర్షము కురియలేదు. పువాసంచేలు, వరిచేలు, కోతలు ముగిసినవి. ప్రతి చేయుచున్నారు. పలి తము యావాయికి [illegible] నుండి ౧౨ అణాలవరకు కలదు. రాయచూరు, మహబూబు నగరు జిల్లాలు తప్ప మిగత ప్రాంతములలో మాగిచేలు మంచి స్థితి యందున్నవి. మహమ్మాదు ఔరంగాబాదు, పరభణీ జిల్లాలలో గల గోధుమలు, దొడ్డుబియ్యము, జొన్నలు జిల్లాలలో యావాయికి ౩౪, ౪, ౧౪, సేర్లు, నగరములో దొడ్డుబియ్యము. పచ్చజొన్నలు, ౫, ౯ సేర్లును అమ్మబడుచున్నవి. అంటువ్యాధులు తక్కువ నివారణ పనులకు నిర్విఘ్నము [illegible] ముం దిపని చేయుచున్నారు

ప్లేగు రిపోర్టు

హైదరాబాదునందును పట్టాన గ్రామములందును, డి ౨౯ వ తేది ౨౫ గురు వ్యాధిగ్రస్తులయి (౧౫) గురు మరణించిరి. హెల్తు క్యాంపులో ౧౭౭౩౦ మంది నివసించుచున్నారు. ౨౩౪౭ ఎలుకలు చంపబడినవి.

సికింద్రాబాదునందు ౨ వ్యాధిగ్రస్తులయి ఒకరు మరణించెను.

ఆంధ్రోద్యమ పరిచారము

శ్రీ లోకేగారి లక్ష్మణశర్మగారు, కేంద్రసంఘ ప్రచారకులు

౭ వ తేదియందు

గద్దకు కాలాకోటలోని యొక చిన్న గ్రామము, రైలు స్టేషనునుండి ౩ మైళ్ళ దూరములో నున్నది. ఇచ్చట నొక లోకల్ఫండు పాఠశాల కలదు. దీనిలో సుమారు ౩౦ మంది విద్యార్థులు విద్య నభ్యసించుచున్నారు.

ఇచ్చట శ్రీయుత వెంకటనారాయణరావుగారను దేశముఖులు గలరు. వీరు గొప్ప ఆంధ్ర దేశాభిమానులు. వీరు దేశబంధు, సమీక్షా, సుజాత, గోలకొండ, శారద మున్నగు పత్రికల తెప్పించుచున్నారు.

ఇచ్చటికి (పద్మారము స్టేషనుకు) ఆర మైలు దూరమున నున్న చెరువునుండి మెదకు పురమునకు మోటారు సర్వీసు గలదు. ఇక్కడ డా శ్రీ శివమూర్తి విఠలయ్య గారును, వారి కుమారులగు రామకృష్ణయ్య గారును, అగంతకులకు అన్నదానము చేయుచుండురు.

౯ మెదకు

ఇది తాలూకా ప్రధానస్థలము. ఇచ్చట నొక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకలదు. ఆంధ్రభాషా సంజీవనియను నొక గ్రంథాలయ మిచ్చట స్థాపింపబడి యుండెను. కాని స్థాపకులందు తెగిన కారణము, ఆత్మాభిమానము లేకయుండ చాల పుస్తకములు, చెదలు దినములో నశించినవి. సుమారు నందవరకు మిగిలియున్నవి దీనిని పునరుద్ధరించుటకు శ్రీయుత పి. సూర్యనారాయణ శాస్త్రిగారు యత్నించుచున్నారు. వీరి ప్రయత్నము క్రమముగా కొనసాగకలదు. గ్రంథాలయ కార్యదర్శిగారు భాగవతము సీతారామరావుగారు, ఎంతయు కృషిసల్పుచున్నారు మెదక్ ముమీదా సానుకూల ముత్సాహమవసరము

శ్రీయుత రఘుపతిరావుగారు ఇచ్చట వెస్లీయను మిషనువారి ఆకౌంటెంటు పనిచేయుచున్నారు వీరు గొప్ప దేశాభిమానులు విద్యాప్రియులు. వీరి స్వంత గ్రంథాలయమున సుమారు (౫౦౦) పుస్తకములు కలవు చదువుకోవానే వారలకు నివి యుపయోగపడుచున్నవి. శ్రీ రావుగారు గోలకొండ పత్రికకు (౧౨) గురు చందాదారుల నిప్పించి తమ పత్రికాభిమానమును వెల్లడించిరి.

మద్రాసు కాంగ్రెసు

డిసెంబరు ౬. తేది ప్రారంభమగును

అఖిల భారత కాంగ్రెసు సంఘము డిసెంబరు ౨౪ వ తేది సమావేశమగును. ౨౪, ౨౫ తేదీల యందు విషయనిర్ణయసభ సమావేశములు జరుగును. ౨౬ తేది కాంగ్రెసు ప్రారంభమగును. ౨౭, ౨౮ తేదీలయందు కాంగ్రెసు తీర్మానములు చర్చ జరుగును

ప్రతినిధుల వసతులు

కాంగ్రెసు మందిరము వద్ద మూడువేల ప్రతినిధులకు వసతులు కల్పింపబడినవి. కుటుంబముతో వచ్చే వారికొరకు ప్రత్యేక గుడిసెలు గలవు. వీని కొఱకు వెంటనే దరఖాస్తులు పంపుకొనవలయును.

స్త్రీల టికెట్లు

ప్రేక్షకులకు రు ౨౦, రు ౧౫, రు ౧౦ లవి గలవు. వేదిక పైని స్థలమునకు రు ౧౦౦ లును, నేలపై నుండు స్థలమునకు రు ౫ నిర్ణయింపబడినవి.

శబ్దాతిశయకరణ యంత్రము

కాంగ్రెసు మందిరములో ఈ యంత్రము కాంగ్రెసు చర్చలు, మున్నగునవి స్పష్టముగా విన బడుటకు ఏర్పాటు చేయబడును.


మెదకు నిజాం రాష్ట్రములోని వెస్లియను మిషను సంస్థలకు ప్రధానస్థలము. ఇచ్చట మహోన్నతమగు క్రైస్తవాలయము ఇటీవల సుమారు పదిలక్షల రూపాయల వ్యయముతో కట్టబడినది. దీనిలో క్రీస్తు మహానుభావుని చరిత్రముగల యొక అద్దము వెల పదివేల రూపాయలు అయినదట. మిషనువారు ఆసుపత్రి పురుషుల కొకటియు, స్త్రీలకొకటియు నడపుచున్నారు. సర్కారు వైద్యశాలయొకటి గ్రామమునను న్నను జనులు దీనిలోనే ఉపచారమును పొందగోరెదరట. మిషనువారొక మిడిలు పాఠశాల బాలురకొరకును, ప్రైమరి పాఠశాలయొకటి బాలికలకొరకును ఏర్పరచియున్నారు. థియోలాజికల్ కాలేజికొరకొక క్రొత్తమందిరము నిర్మితమగుచున్నది. మిషనువారి ఆవరణమున విద్యుచ్ఛక్తి యంత్రము కలదు. రాత్రులందు దీపములు వెలిగించెదరు.

ఇచ్చట నొక ఇరిగేషను డ్యాంబు గలదు. దీని యందు (౩౫) మంది సభాసదులున్నారు. వీరు విశేషముగా అబ్కారి ఉద్యోగస్థులు. అటుల ఏర్పాటులు కలవు. ఆంగ్ల, ఆంధ్రపత్రికలు వచ్చుచున్నవి.

శ్రీయుతులు పాలపర్తి సత్యనారాయణ, కనకరాజు పేరయ్యశర్మ, పి. సూర్యనారాయణశాస్త్రి, శేషప్రాజు లక్ష్మీనరసింహారావు పంతులు గార్లవంటి భాషాభిమానులుగల ప్రదేశమునందు మాతృభాషాభిమానము విజృంభింపక ఉండదని మాతలంపు.

ఇచ్చటి శ్రీయుత డేవిడ్ సాంసను గారు మిగుల ఉత్సాహవంతులగు ఆంధ్రసోదరులు, ఆంధ్రోద్యమవ్యాప్తికి తోడ్పడ వాగ్దాన మొనర్చియున్నారు.

ఇచ్చటికి (౫) మైళ్లదూరముననున్న యొక చిన్న గ్రామమున మ. రా. మాసుమదిరావు శాస్త్రిదారు గారు ముఖ్యులు. వీరు తెనుగుపత్రికకును సుజాత పత్రికకును చందాదారులై తమ భాషాభిమానము వెల్లడించిరి. వీరి తోడ్పాటు మెదకు గ్రంథాలయమునకు లభించుగాక!



ప్రొఫెసర్ యస్. రాధాకృష్ణన్ గారి హితోపన్యాస సంగ్రహము

విశ్వవిద్యాలయశబ్దము మనదేశములో క్రొత్తగా వాడుకలోనికి వచ్చినది. కాని భావాదము బహుప్రాచీనమైనది. మనదేశపు ప్రాచీన గాథలనువిమర్శించినయెడల, అనేకమంది శిష్యులు గురువరేణ్యులవద్ద చేరి జ్ఞానోపదేశమును పొందుటయును ప్రజలత్యుత్సాహముతో గుమిగూడి అట్టిగురు పీఠములవద్దకు వచ్చుటయును ప్రాచీన సాంప్రదాయమైనట్లుగా తెలియుచున్నది. హిందూదేశమునకు పశ్చిమోత్తరముగా నుండిన గాంధార దేశమునకు ముఖ్యపట్టణమైన తక్షశిల యందు క్రీ. పూ. సాల్గవశతాబ్దమునందే గొప్ప విద్యాపీఠముండెననియు, ఆదియే వ్యాకరణవేత్తయగు పాణిని నివాసస్థానమనియు తెలియుచున్నది. చారిత్రిక విఖ్యాతిమైన నలంద, విక్రమశిల, కాశి, నవద్వీపము ఆంధ్రదేశములోని ధరణికోట పూర్వమొకప్పుడు సుప్రసిద్ధ విజ్ఞాన నిలయములై యుండెను. ఆసియాఖండ ప్రాగ్భాగములనుండికూడ విద్యార్థులనేకులు ఈ విద్యాపీఠములకు వచ్చుచుండెడివారు.

విశ్వవిద్యాలయ శబ్దార్థమునుబట్టి అధ్యాపకులును ఆధ్యాపితులును, సహకుటుంబీకులవలె ఏకకూటములై వర్తించవలెను. ఇట్టి విశ్వవిద్యాలయముల మూలముననే జనులయందు నూతనాదర్శములు, నూతన జ్ఞానబీజములను నాటుకొనుచుండును.

విశ్వవిద్యాలయ విద్యాప్రచారమువల్లనే ప్రజలయందు ఉదారభావమును గల్పించి అన్యమత సహనము, ఆత్మపరిశోధనము గలుగజేసి భిన్నమతములవారికి సమాధాన పర్చవలయును.

అభిప్రాయ స్వాతంత్ర్యమును, చిత్తవృత్తియందు స్వేచ్ఛయును లభింపజేయుటయే విశ్వవిద్యాలయముయొక్క ఆదర్శము. విశ్వవిద్యాలయమంతయు మనోస్వాతంత్ర్యముగల ఒక భిన్న సంఘమై యున్నది.

ఒక యుగములో గొప్పజాతీయోత్తేజము విజృంభణ నూతనధర్మ సంస్థాపన జరిగినపుడు వెన్వెంటనే ఇంకొక యుగములో మాధుర్యము విజ్ఞానసంపన్నము కలుగుచుండును. వేదయుగమునాడు దివ్యజ్ఞానులయొక్క ధీమహోన్నతిశయంబు, వీర్యబల సంపన్నత, వారు ప్రపంచమునకు చాటిన అచంచల ధర్మసూత్రములు, ఆయుగముయొక్క జ్ఞానవికాసమును చాటుచున్నవి. పౌరాణిక యుగములోని మహాభారత కథయందు కల్పించు తత్త్వజిజ్ఞాసువుల మనోస్వాతంత్ర్యమును సత్యాన్వేషణమును ఆయుగముయొక్క జీవకళను చాటుచున్నవి. తిరిగి బౌద్ధయుగమునందు దేశమొకపర్యాయము సంక్షోభితమయ్యెను. భావస్వాతంత్ర్యము మరొకమారు తలయెత్తి జాతీయ జీవితమునకు నూతన స్పష్టి వికాసమును కల్పించెను. మధ్యాసియా ఖండమునకు గూడ ఈ నూతన వికాస ప్రభావము వెల్లువలై వ్యాపించెను. మహాయోధుడగు చంద్రగుప్తుడు ఈ భూఖండమునంతను ఏకీభవింపజేసెను. శాశ్వతకీర్తివహించిన అశోకుడు తన బౌద్ధమత ప్రచారకులను సిరియా, ఈజిప్టు, సిరను, ఎపిరస దేశములకు గూడ పంపియుండెను. చైనా, జపాన్, బర్మా, సింహళ దేశవాసులకు హిందూదేశము మతపీఠమై వెలసెను. గుప్తవంశీయ రాజులును, వర్ధనవంశీయ రాజులును పరిపాలించిన కాలములో జాతీయ విజ్ఞానము నానా విధములగు వికాసముల నొందెను. కవిత్వము, గణితము, ఖగోళ విజ్ఞానములను విస్తరించి శిల్పము, చిత్రకళ ... లకు చెక్కుచెదరని వ్యాప్తి నొందినవి. వీరస్త్రీ ... మేధాసంపన్నులై యుండిరని యనుటకు సందేహము లేదు. కాని అకల్పిత సామర్థ్యము అభావవికాసము కొంతకాలమునకు క్షీణించెను. నూతన కాలోత్సాహమును ప్రాపు కొనగల ఆత్మవిశ్వాసము ప్రజలలో మాయమాయెను.

నూతనభావ వికాసమునకు సహాయకారియై ఆంధ్రవిశ్వవిద్యాలయము వర్తించవలయును. భారతీయుల ప్రాచీన చరిత్రా విశేషములను విజ్ఞానవైద్యము పరిశోధించవలసియున్నది. మన పూర్వచరిత్రను పరిశోధించుటవల్ల మనవిజ్ఞాన సంపద హెచ్చును. యథార్థ విశ్వాసములను జయించుటకు సాధన భూతమగును. నిష్పక్షపాత బుద్ధితో, సత్యాన్వేషణ దృష్టితో ప్రాచీన విషయ పరిశోధనల జేయుటకు విశ్వవిద్యాలయమే తగిన యునికిపట్టు.

సాధ్యమగునంతవరకు ఆంధ్రభాషయందే సర్వవిషయములుబోధించవలయును. ఇంగ్లీషుభాష నానారాష్ట్రభాషలుగుటయే గాక భారతజాతీ యభివృద్ధికి ముఖ్యమయినది. ఉద్యోగముల కొఱకు ప్రాముఖ్యము వారికొఱకిది కావలసి యుండును. ప్రతి విద్యార్థికి ప్రకృతి శాస్త్రములయందు కొంత అనుభవము కలిగించవలయును. ఇప్పుడు విద్యాధికులలో నిరుద్యోగము హెచ్చుచున్నది. సాంకేతిక విద్యలు నేర్పబడుటలేదు. అయిదు సంవత్సరములనుండి ఇరువది సంవత్సరముల వఱకు నేర్చినవిద్య నిరుద్యోగమునకు తోడ్పడుచున్నది. ప్రకృతి సంపదగల విదేశముల విద్యార్థులు తమ కాలము వృథాపుచ్చుచున్నారు. బ్రిటనువారు మనతో నూఱు సంవత్సరములనుండి సంబంధమున్నను మన అభివృద్ధి కొఱకు ఆదేశీయులు పాటుపడలేదు. సాంకేతిక విద్యాసంస్థలకును విశ్వవిద్యాలయమునకు సంబంధము నుండవలయును. విశ్వవిద్యాలయము చక్కగ నడచుటకును, ప్రభుత్వము వారును, ముఖ్యముగ విద్యాభిమానులును విరివిగ విరాళము లొసంగి తోడ్పడవలయును.

నూతన పట్టభద్రులారా! స్వరాజ్యమని కేకలిడుటచేతనే దానిని సంపాదించజాలము. ఐకమత్యము కలిగియున్నట్టియు, అభివృద్ధి గోరుచున్నట్టియు, ఒకజాతిని వేరొకజాతి అణచియుంచజాలదు. స్వరాజ్యమనగా ప్రభుత్వముయొక్క మార్పుగాదు. మనమిప్పుడు పరిపాలనా యంత్రమును విమర్శించుటలో కాలము గడపుచున్నాము. కాని మన ప్రవర్తనము చక్కబరచుకొనుటకు ప్రయత్నించుటలేదు. ఒకవ్యక్తి తనసోదరుని పరాధీన శృంఖలములచే బాధింపజాలడు. పరమేశ్వరుడే ప్రాణునకి తగిలించును. మనము ఐకమత్యముతోను, అన్యోన్య సహకారముతోను జీవయాత్ర గడపవలెను. ఆర్థిక, సాంఘిక, రాజకీయాభివృద్ధి కలుగజాలదు. ఇట్టి శక్తియొకట ఏమియును నిలువజాలదు. విద్య, శిక్షణము, శాంతియే మనకు తోడ్పడును. భారత దేశములోని ఆంధ్రదేశమే ఐకమత్యమునకు దారి జూపవలయును, ఇచట పాత అభిప్రాయములు పోవుకొనిలేవు. మనవిశాల హృదయము, దాతృత్వము ప్రసిద్ధిబడసినవి. సంఘసంస్కారము జరుగుచున్నది. మన స్త్రీలు స్వాతంత్ర్యమనుభవించుచున్నారు. హిందువులు, మహమ్మదీయులు, క్రైస్తవులును, మాతృభాషయగు ఆంధ్రమునొకటే చెప్పగలరు. విశ్వవిద్యాలయము దేశసేవానురక్తి, దైవభక్తి, గల యువకుల సిద్ధపరచిన దేశ్యక జాతీయమకాసము కలుగును.

గ్రామ సమాచారములు

పండిత సన్మాన సభ

(ప్రత్యేక విలేఖరి)

నైజాము రాష్ట్రమున చివర భాగమునగల యెల్లుబాలెము గ్రామమునందలి మహాజనులు ఆంధ్ర భాషానిలయమున విఖ్యాత చారిత్రక పరిశోధకులును శతావధానులునగు శ్రీమాన్ దూపాటి వేంకట రమణాచార్యుల వారిచే నైజామాంధ్రరాష్ట్రచరిత్ర విమర్శోపన్యాస మిప్పించి వారిచే కాకతీయ సామ్రాజ్య చరిత్ర వ్రాయించి వారిని సన్మానించుటకై ఈ నెల ౧౩౩౭ ఫసలీ సరియగు ప్రభవసం॥ మార్గశిర శు ౭ శుక్రవారమునాడు సాయంకాలము ౬ గం టలకు భాషానిలయ మందిరమున శివాలయమున సమావేశమయ్యెను. అన్యావధిగా సభ యేర్పాటుచేయబడుట చే దూర దేశాగతులగు ప్రేక్షకులు హెచ్చుగా లేకున్నను, సమీప గ్రామముల నుండియు, సత్తుపల్లి తాలూకా స్థలములనుండియు భాషాభిమానులగు న్యాయవాదులు, కవులు పండితులు, ఉద్యోగులు చాలమంది యరుదెంచి సభ నలంకరించిరి. సభ్యుల పక్షమున మ. రా. చింతలపూడి గోపాలరావుగారి యుపపాదనపై మ. రా. దేవంభట్ల అనంత పద్మనాభం శాస్త్రిగారు మధిరనుండి యరుదెంచిన న్యాయవాదులగు శ్రీయుత. మాదిరాజు లక్ష్మీకాంతరావు గారిని అధ్యక్షస్థాన మంగీకరింప జేసిరి. సభ్యుల కోర్కె ననుసరించి లక్ష్మీకాంతరావుగారు అధ్యక్షులైరి. పిదప మ. రా. దేవంభట్ల అనంత పద్మనాభశాస్త్రి గారు వేంకట రమణాచార్యులుగారిని సభ్యులకెఱుక పరచి చారిత్రక పరిశోధన విషయమై వారొనర్చిన కృషి నగ్గడించిరి.

శ్రీమాన్ రమణాచార్యులవారు తాము పుట్టి మొదట యెల్లుబాలెమున ఎరిగిననాటి మొదలు నైజాము రాష్ట్రమున ప్రత్యేకాభిమానము గలవారయ్యును అప్పటినుండి నేటివరకు వారొనర్చిన చారిత్రక స్థల వివరణమును, పడిన కష్టములను జెప్పిరి. నైజామాంధ్ర దేశమునందలి ప్రతి గ్రామమును, అరణ్యములును ఆంధ్రభాషను జాతిని యుద్ధరించిన మహారాజులు కవులు భక్తులు మున్నగువారి పాదస్పర్శచే పవిత్రములయిన పుణ్యభూములని సువర్ణ గంటమున్నర కాలము సర్వజన హృదయంగమముగా నుపన్యసించి తమచే రచింపబడబోవు కాకతీయ సామ్రాజ్య చరిత్ర సభ్యుల యాదరణాభిమానములపై నాధారపడి యున్నదని చెప్పిరి.

తరువాత కాకతీయ సామ్రాజ్య వినాశ కాలం తరమునుండి నేటివరకు గడచిన రాష్ట్ర భాషా జాతీయ పరిస్థితుల చరిత్రమును, సూత్రప్రాయముగా మ. రా. మాడపాటి రామచంద్ర రావుగారు ముచ్చటించిరి.

శ్రీమాన్ వెంకట రమణాచార్యులుగారు (శతావధాని) శ్రీ౦ కవనము రసపోషణము శబ్దము పండిత జనైక వేద్యములగు కృతులలోనే కవనియైన మీలపాటలు, బాలికపద్యములు, యింకను పాటలవంటి పామరజనకేయములలో మాతో, సృష్టి భావములు ఆధ్యాత్మిక తత్త్వములు నిగూఢములుగానున్న వని యుపన్యసించిరి.

తరువాత మ. రా. మామునూరి నాగభూషణ రావుగారు నందూరి సుబ్బారావుగారి యెం౦ పాటలు జదివి సభ్యుల కానంద పరవశుల గావించిరి.

అధ్యక్షులు తమ సహజ చతుర వచనములతో పరిశోధకుల కష్టములు సంసారిక జీవన మెవరెవ్వారికి దిద్దిపట్టి శ్రమగలిగినంతనే చీకాకుపడుచుండగా వేంకట రమణాచార్యుల వారివంటి పూర్వుల శరీర బలహీనతను మాత్రము కార్యమును పైపైనుకొని యమిత శ్రమలను లోనై విమర్శక కార్యమును నిర్వహించగలుగుట కీర్తి రావు గ్రహమే కారణమనియును, వారి కాకతీయ సామ్రాజ్య చరిత్రయీ యాశ్వాసనియొక్కటి మన ఆంధ్రుల యొక్కయు సాదరాభిమానము అవసరమనియు నుపన్యసించిరి. తరువాత సభ్యులచే యీయబడిన 160 కల్దారులను ఆచార్యుల వారికి కాకతీయ సామ్రాజ్య ముద్రణా వ్యయములకై గాను బహుమానముగా నొసంగిరి.

అధ్యక్షులకును సభ్యులకును కృతజ్ఞతా వందనములతో సభ ముగింపబడెను.

పాల్వంచ సంస్థానాంధ్రజన సంఘము

ఉద్దేశము:— నిజాంరాష్ట్ర ఆంధ్రజన కేంద్ర సంఘమువారి యాశయముల ననుసరించుచు. ఈ సంస్థానాంధ్రులందు పరస్పర సానుభూతిని కలిగించి వారి యభివృద్ధి కన్ని విధముల ప్రయత్నించుట.

కార్యవిధానము:—

(౧) ఆంధ్రోద్యమ ప్రచారము సల్పుట (౨) గ్రంథాలయములను పఠన మందిరములను, పాఠశాలలను ప్రోత్సహించుట, నెలకొల్పించుట (౩) విద్వాంసులను గౌరవించుట సన్మానించుట (౪) విద్యార్థులకు సహాయము ప్రోత్సాహము జేయుట (౫) కరపత్రములు, లఘుపుస్తకములు ఉపన్యాసములు మొదలగువాని విజ్ఞానమును వ్యాపింపజేయుట.

విజ్ఞప్తి

సుప్రసిద్ధులగు శతావధాని వేలూరి శివరామశాస్త్రిగారి యాధిపత్యమున ఈ సంఘము ప్రారంభోత్సవము, నిర్మాణము జరిగియుండుటెల్లరెరిగినదె విద్యావిషయము నందును, భాషా ప్రచారమునందును, ఈ సంస్థానాంధ్రులితర ప్రాంతముల వారికంటె అన్నివిధముల వెనుకబడియున్నారు. ఇదివరకెట్టి ప్రచార ప్రబోధకములు జరిగియుండకలేదు బూర్గుంపాడు, అశ్వారావుపేట కుక్కునూరులందు గ్రంథాలయము లేర్పడి కొంత యభివృద్ధిని జూపుచున్నవి. ఈ సంఘోద్దేశముల విస్తరించజేసి ప్రచారప్రబోధనము గావించవలసియున్నది. ఈ కార్యముల నిర్వర్తించుటకై ఆంధ్ర మహాశయులు యథాశక్తి ద్రవ్యసహాయము నొసంగ ప్రార్థితులు. ఈ సంఘమునకు వివిధ గ్రామములందునగల కార్యనిర్వాహక సభ్యుల పేర్లను, సభ్యులను జేర్పించి పాటుబడుదురు. ప్రతిసభ్యుడును సంవ ౧ కి ౦-౮-౦ లు మాత్రమే స్వల్పచందా. చెల్లించు చుట నిర్ణయింపబడినది. ఇదియొక కష్టతరము కాదు. సంఘాభివృద్ధికి ఈ ధనము సద్వినియోగము కాగలదు. కాన ఈ సంస్థానాంధ్రులెల్లరు సభ్యులుగ జేరుదురు ధనభాగ్యులు కార్యదర్శుల వద్ద లభించును. నిజాం రాష్ట్ర ఆంధ్రజన కేంద్రసంఘమువారి యాంధ్రుల యభివృద్ధికి తమ ప్రచార ప్రబోధముల నొసంగి తోడ్పడగలరని నమ్ముచున్నారము. ఆంధ్రసంస్థల పత్రికాధిపతులు తాము చేయదగు ప్రోత్సాహ మొసంగుదురు. ఈ సంఘాభివృద్ధి కొరకు కొద్ది మొత్తమైనను కృతజ్ఞతతో స్వీకరింపబడును.

కుక్కునూరు (నిజాం) కూనవరం పోష్టు. గోదావరి. } ఇట్లు విన్నవించు శ్రీ. కెం. రా. ల. నా. శర్మ కార్యస్థాన కార్యదర్శి.

రేపల్లె

౫ వ యాదవ మహాజన సమావేశము

19–11–27 వ తేదిన ప్రారంభింపబడిన పై మహాజనసమావేశమునకు శ్రీయుత కె. లక్ష్మీనారాయణ యాదవ అధ్యక్షతక్రింద వివిధప్రాంతములనుండి పలువురు సభ్యులు విచ్చేసి కార్యక్రమమును జయప్రదముగా నిర్వహించిరి. నిజాంరాష్ట్ర యాదవ సభ్యులలో ముఖ్యులగు శ్రీయుత సంఘం సీతారామయ్య, యాదవగారు రామచంద్రయ్య, సీతాపతి, గంగయ్య మొదలైన యాదవులుగూడ సమావేశమునందు జేర్గొనుట మిగుల శుభసూచకము. *ఆహ్వానసంఘాధ్యక్షులగు శ్రీయుత అంగడాల లక్ష్మయ్య యాదవగారు ప్రేక్షక ప్రతినిధులకు నొసగిన పసుపాయములు ప్రశంసనీయములు. నియమితకాలమునకు సభసమావేశమై చిర: జీవులగు విష్ణు, జాన రాం, కమలనయనం సుస్వరములతో హిందీ భాషలలో క్రమముగా పఠించిన మంగళగీతములతో ప్రారంభింపబడి ప్రథమ దినమున ఈ క్రింది తీర్మానములు గావింపబడినవి.

(౧) యాదవ శబ్దమును ప్రతి యాదవుని నామము చివర యుపయోగించుట, కోర్టులలోగాని రాజకీయోద్యోగములలోగాని యుద్యోగమును తుదయాదవ శబ్దమును చెప్పుకొనుట కీసభవారు తీర్మానించుచున్నారు.

(౨) పాలు పెరుగు స్త్రీలు యిల్లిల్లు తిరిగి విక్రయించగూడదనుట గూర్చి చర్చించబడి గ్రామములో విక్రయించునట్లు తీర్మానించ —

[illegible] జరిగిన తీర్మానములు

౧ యాదవ బాలురలో యింగ్లీషు భాష యందు నుత్తీర్ణులైన వారికి ప్రత్యేక యుద్యోగస్థానము ను, ఇట్టి యుద్యోగములయందున్న వారికి క్రమశః వృద్ధి నిన్ని తెనాలి [illegible] జిల్లా తాలూకా [illegible] క్రమముగా [illegible] సీతారామయ్య, [illegible] యాదవ గార్లు సభ్యులు గాసుండు యాదవ వులకు ప్రత్యేక స్థానమును గలిగించుటకై సభ వారు గవర్న్మెంటు వారికి సిఫారసు చేయుచున్నారు.

౨. శాఖాభేదములగూర్చి పలువురు పలువిధ ముల చర్చించిన తరువాత శ్రీయుత బత్తుల లక్ష్మయ్య యాదవగారు శాఖాభేదములు తొలగించిన గలుగులాభ ముల సూచించుచు యొక ప్రతిపాదనము [illegible] ఆక్షేపణ లేకుండునట్లు ([illegible]) సూచింప సభ్యులు ఏకగ్రీవముగా తీర్మానించిరి.

౩. [illegible] యాదవగారు [illegible] నెలకొల్పు [illegible] సభ్యులు తీర్మానించిరి.

అధ్యక్షులకు, ఆహ్వానసంఘాధ్యక్షులకు, ప్రతినిధులకు, ప్రేక్షకులకు ఆహ్వానసభ్యులకు అభివాదన ములతో సభముగిసినది.

ఇట్లు

పోలంవీరయ్య యాదవ

గౌ॥ కార్యదర్శి

నిజాంరాష్ట్రయాదవమహాజన సమాజము

హైదరాబాదు

శ్రీమత్పరమహంస జి.యస్.బి. సరస్వతిగారు

శ్రీమత్పరమహంస స్వామి జి. యస్. బి. సరస్వతియను యతీంద్రులవారు చిత్తూరు జిల్లా చంద్రగిరి తాలూకా మల్లవరము గ్రామమున 1878 సం. మే నెల 22 వ తేది జనన మొందిరి. వీరు ప్రబంధ పరమేశ్వర బిరుదాంకితులును భారత గ్రంధకర్తలలో నొకరగు యెఱ్ఱాప్రగడ అనువారి వంశములో పుట్టినవారు. వీరు 18 సంవత్సరముల వయస్సున కామకోటి పీఠాధ్యక్షులగు శ్రీ రామానంద సరస్వతి స్వాములవారి దగ్గర సన్యాసాశ్రమమును స్వీకరించి పీఠాధ్యక్షులై ద్రవిడ మహారాష్ట్ర ఆంధ్రదేశములయందు సంచారము నొనర్చి, తుదకు పదివత్సరముల క్రితము పీఠమును సయితము త్యజించి దేశోద్ధారణ కొరకు పాటుపడుటకు నిశ్చయించి సర్వజనులు వేదాది విద్యలు నభ్యసించవచ్చునని వాదోపవాదములు ఆంధ్రదేశమున గావించిరి. వీరు, రెడ్డివారు మొదలగు వీరులు శూద్రులు గారనియు క్షత్రియులై యున్నారని చాలామంది గొప్ప పండితులతో వాదన [illegible] జయమొందిరి [illegible] 10 భాగములు గ్రంథములను రచియించిరి. యీ మహాత్ములు యీ హైదరాబాదు నందలి రెడ్డి ప్రముఖుల యాహ్వానముపై నెల్లూరు జిల్లా [illegible] పేటనుండి బయలుదేరి 29,11,27 తేదిన యిచ్చటికి చేరిరి. యీ మహాత్ములు రెడ్డి హాస్టలులో యున్నారు. 2,12,27 ది సాయంత్రము 5 గంటలకు రెడ్డిగ్రంథాలయ హాలులో 'హిందూ సంఘసంస్కారావశ్యకత' యను విషయమును గూర్చి యుపన్యసించిరి. వీరు యింకా కొద్దికాలము యిచ్చట నివసించెదరు. అప్పుడప్పుడు బహిరంగ ఉపన్యాసములు గావించెదరు.

హైదరాబాదు శాసనసభ

ఇదివరలో ప్రకటింపబడినట్లు శాసనసభసమావేశము సోమవారమునాడు ఉదయము న్యాయశాఖా మంత్రులగు నవాబుసర్ అమీన్ జంగు బహదూరు యాజమాన్యమున జరిగినది. ఈసమావేశము అధికార సభ్యులును అనధికారసభ్యులును వచ్చిరి. గుండేరావు వకీలుగారు హైదరాబాదు న్యాయవాదులకు చట్టము ననుసరించి మొదటి దర్జా వకీలు ఏడుసంవత్సరములు న్యాయవాదవృత్తి చేసినపిదప అడ్వొకేటు దర్జా నిచ్చుటకు [illegible] పరీక్షలో [illegible] యుండవలెనని సవరణ ప్రవేశ పెట్టిరి. దీనికి వ్యతిరేకముగ అనధికార సభ్యులనేకులు మాట్లాడిరి. హైకోర్టు అంగీకరించుట న్యాయము గాదనియు, సంవత్సరములకొలది న్యాయవాద వృత్తి చేసినవారికి పరీక్షలు [illegible] తగదనియు, వీరు వాదించిరి. అనంతరము కొత్వాలు వెంకటరామారెడ్డిగారు యీ విషయమై ముచ్చటించుచు ఇట్టి న్యాయవాదులను ఏడుసంవత్సరములు న్యాయవాదవృత్తిలో నుండిన పిదప పాతకాలలో [illegible] తీర్మానించుట హాస్యాస్పదమనియు, అన్యాయమనియు వాక్రుచ్చిరి. మహమ్మదలీసా॥ ఫాజిల్ వకీలుకూడ వ్యతిరేకముగా [illegible] మాట్లాడిరి. అంతసందరు అధిక సంఖ్యాకులచే వీగిపోయెను.

పిమ్మట కొన్ని ఇతరవిషయములు ఆలోచనకు తేబడినవి. ఇంతవరకు బిల్లుగనున్న హైకోర్టు చట్టము శాసనరూపమొందించబడినది.

అనంతరము న్యాయమంత్రి నవాబు ఫిరోజ్ యార్ జంగ్ బహదూరు ఇతర రాష్ట్రములనుండి అపుడపుడు వచ్చి పనిచేయు న్యాయవాదులగూర్చి హైదరాబాదు న్యాయవాదుల చట్టమునందుగల సెక్షను సవరణ ప్రవేశపెట్టి ఇదిరాబోవుసభలో విచారించుటకై తీర్మానింపబడెను.

నోటీసు: [illegible] విషయముల విచారణ తదుపరి ముగిసెను.

శ్రీఝాన్సీమహారాణిలక్ష్మీబాయి వర్ధంత్యుత్సవము

ఈ యేడు [illegible] సంతోషించిన వారై [illegible] సకల సౌఖ్యములను [illegible] చున్నారు. మఱియు విద్యా వివేకములు గల తీవ్రబుద్ధి కలవారై యుండిరి. కాని, [illegible] సుగుణములలో ముఖ్య గుణములగు [illegible] వికత్వము లేక పోవుటచే తన గ్రామస్థులు [illegible] యీనాడున్న సంపన్న [illegible] విద్యా హీనో [illegible] ఆపుష్పము [illegible] పుష్పమువలె ప్రకాశించుటలేదు. మఱియు యీ గ్రామస్థులకు [illegible] తెలిసిన విషయములితరులకు చెప్పవలెననియు కాని, తమకు తెలియని విషయములితరుల వలన నేర్చుకొనవలెననియు కాని కుతూహలమే లేదు. దీనికి కారణము [illegible] సకల దుర్గుణములకు మూలము వైషమ్యము. [illegible] జనులలో తెలిసి తెలియక [illegible] సద్గుణము [illegible] చున్నవి. ఈ గ్రామములో బాలికా పాఠశాల [illegible] స్త్రీ సమాజము [illegible] నెలకొల్పవలెనని [illegible] హిందూ దేశమున [illegible] శ్రీ ఝాన్సీ మహారాణి లక్ష్మీబాయి జన్మించిన [illegible] చేయించి బాలికా పాఠశాలలో [illegible] మహారాణీ జ్ఞాపకార్థము స్త్రీ సమాజము నెలకొల్పవలెనని [illegible] గ్రామస్థులలో [illegible] ప్రముఖులగు [illegible] సభకు [illegible] స్త్రీలు తమ [illegible] మనుష్యులలో [illegible] వెళ్లనిదే మనము [illegible] మఱి కొందరు [illegible] పరిహసించుచుండిరి. [illegible] స్వల్పజనము 20 మంది మాత్రము వచ్చినారు. ఇందుకు విద్యావివేకములు గల వారే యిట్టి దురభిప్రాయములు కలిగియుండిరిగదా! కేవలము మూఢస్త్రీలకు విద్యయొక్క విలువ యెట్లు తెలియగలదు? వచ్చినవారు [illegible] ఉపన్యసించిన విషయముల కామోదించిరి. యీ స్వల్పజనముతోనే యీ స్త్రీసమాజము [illegible] దైవానుగ్రహంబున వృద్ధి బొందు నుగాక.

చాట్రాతి లక్ష్మీనరసమ్మ

..G. No. N. 45. REG. No. M. 218

గోలకొండ పత్రిక
సుల్తానుబజారు హైదరాబాదు, దక్కను.
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధసంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౮

STAMP

Printed and Published by S. Pratapa Reddy at the Golkonda Press Troop Bazar, Hyderabad Dn.